R.N.I.No.TELMUL/2016/73158,
HSE No.1051/2026-2028.

[Price : ₹. 10-00.

RIGHT TO INFORMATION

తెలంగాణ రాజ పత్రము

THE TELANGANA GAZETTE

PART - VII EXTRAORDINARY

PUBLISHED BY AUTHORITY

No. 22] HYDERABAD, THURSDAY, APRIL 2, 2026.

NOTIFICATIONS RELATING TO THE ADMINISTRATION OF PANCHAYAT RAJ

——x——

TELANGANA STATE ELECTION COMMISSION

ELECTIONS – ELECTIONS TO THE OFFICE OF WARD MEMBER FOR WARD No. 6 OF MAKTHAL MUNICIPALITY, NARAYANPET DISTRICT.

No.150/TGSEC-ULBs/2026 **Date:02.04.2026**

The State Election Commission have issued Notification dated 27.01.2026 for conduct of 2nd Ordinary Elections to (116) Municipalities and (07) Municipal Corporations including Makthal Municipality in Narayanpet District, and as per notified election programme, the list of contesting candidates was published on 03.02.2026 and poll was scheduled on 11.02.2026.

The poll for Ward No. 6, Makthal Municipality was adjourned by the Returning Officer under Rule 16(2) of the Telangana Municipalities and Municipal Corporations (Conduct of Election of Members) Rules, 2019, notified vide Lr.No. 2nd Ordinary Elections/236/2026, dated:10.02.2026 due to the death of Bharatiya Janata Party candidate Sri Erukali Mahadevappa.

Under Rule 16(3) of the Telangana Municipalities and Municipal Corporations (Conduct of Election of Members) Rules, 2019, notice No. 150/TGSEC-ULBs/2026, dated.10.02.2026 was issued to the Bharatiya Janata Party to nominate another candidate within Seven (7) days and the Party has accordingly set up a new candidate.

Now, therefore, in exercise of powers conferred under Article 243ZA of the Constitution of India, read with Sections 194 and 195 of the Telangana Municipalities Act, 2019, and the Telangana Municipalities and Municipal Corporations (Conduct of Election of Members) Rules, 2019, the State Election Commission hereby, calls upon the registered voters of the Ward-6 of Makthal Municipality to elect Member of the Ward and notifies the schedule for conduct of election process for Ward No. 6 of Makthal Municipality as given in the Annexure.

Under Rule 16(4) of the Telangana Municipalities and Municipal Corporations (Conduct of Election of Members) Rules, 2019, the Returning Officer shall publish a fresh list of all contesting candidates for Ward No.6, on the date indicated in the schedule given in the Annexure. The Returning Officer shall inform the contesting candidates and also give wide publicity about the date on which the adjourned poll will be conducted as per the schedule given in Annexure.

Hyderabad,
02-04-2026.

I. RANI KUMUDINI,
State Election Commissioner.

Annexure

Notification No.150/TGSEC-ULBs/2026, Date:02.04.2026

REVISED ELECTION PROGRAMME

Last date for Filing of nomination by another candidate on behalf of Bharatiya Janata Party before the Returning Officer of Ward No.6 in place of deceased candidate **in pursuance with the Notice No.150/TGSEC-ULBs/2026, dtd:10.02.2026**	**06.04.2026 (Monday)** (Upto to 5.00 PM)
Date of Scrutiny of Nomination Papers filed by BJP candidate	**07.04.2026 (Tuesday)** (from 11.00 AM onwards)
Date of publication of validly nominated candidate set up by BJP	**07.04.2026 (Tuesday)** (immediately after completion of scrutiny of nominations)
Date of appeal against rejection of nomination papers of the BJP candidate before the District Election Authority or Additional District Election Authority/ Deputy District Election Authority as authorized by District Election Authority concerned	**08.04.2026 (Wednesday)** (Upto to 5.00 PM)
Date for Disposal of appeal against the rejection of nomination of the BJP candidate	**09.04.2026 (Thursday)** (Before 5.00 PM)
Last date for withdrawal of candidature by the BJP candidate	**10.04.2026 (Friday)** (Upto 3:00 PM)
Publication of fresh list of all contesting candidates in Form-VII under Rule 14 of the Telangana Municipalities and Municipal Corporations (Conduct of Election of Members) Rules, 2019	**10.04.2026 (Friday)** (After 3:00 PM)
Date of Poll	**18.04.2026 (Saturday)** (From 7:00 AM to 5:00 PM)
Date of Re-Poll, if any	**19.04.2026 (Sunday)**
Date of Counting of votes	**20.04.2026 (Monday)** (From 8.00 AM onwards)
Date of declaration of results	Soon after the completion of counting of votes

Hyderabad,
02-04-2026.

I. RANI KUMUDINI,
State Election Commissioner.

సంఖ్య: 150/TGSEC-ULBs/2026 **తేదీ.02.04.2026**

అధికారిక ప్రకటన

నారాయణపేట జిల్లాలోని మక్తల్ మున్సిపాలిటీతో సహా (116) మున్సిపాలిటీలు మరియు (07) మున్సిపల్ కార్పొరేషన్లకు 2వ సాధారణ ఎన్నికల నిర్వహణ కోసం రాష్ట్ర ఎన్నికల సంఘం తేదీ.27.01.2026న ఒక అధికారిక ప్రకటనను జారీ చేయడమైనది. ప్రకటించిన ఎన్నికల కార్యక్రమం ప్రకారం, పోటీ చేసే అభ్యర్థుల జాబితా తేదీ.03.02.2026న ప్రచురించబడింది మరియు పోలింగ్ తేదీ.11.02.2026న నిర్వహించడానికి నిర్ణయించబడింది.

భారతీయ జనతా పార్టీ అభ్యర్థి శ్రీ ఎరుకలి మహాదేవప్ప మరణం కారణంగా, తెలంగాణ మున్సిపాలిటీలు మరియు మున్సిపల్ కార్పొరేషన్ల (సభ్యుల ఎన్నికల నిర్వహణ) నియమాలు, 2019లోని నియమం 16(2) ప్రకారం, రిటర్నింగ్ అధికారి లేఖ సంఖ్య 2nd Ordinary Elections/236/2026, తేదీ.10.02.2026 ద్వారా ప్రకటించి, మక్తల్ మున్సిపాలిటీలోని 6వ వార్డు పోలింగ్‌ను వాయిదా వేయడమైనది.

తెలంగాణ మున్సిపాలిటీలు మరియు మున్సిపల్ కార్పొరేషన్ల (సభ్యుల ఎన్నికల నిర్వహణ) నియమాలు, 2019లోని నియమం 16(3) ప్రకారం, ఏడు (7) రోజుల లోపు మరొక అభ్యర్థిని నామినేట్ చేయాలని కోరుతూ భారతీయ జనతా పార్టీకి నోటీసు సంఖ్య 150/TGSEC-ULBs/2026, తేదీ.10.02.2026 జారీ చేయబడింది; తదనుగుణంగా ఆ పార్టీ ఒక కొత్త అభ్యర్థిని ప్రతిపాదించినారు.

భారత రాజ్యాంగంలోని అధికరణం 243ZA ద్వారా సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ, తెలంగాణ మున్సిపాలిటీల చట్టం, 2019లోని సెక్షన్లు 194 మరియు 195తో పాటు తెలంగాణ మున్సిపాలిటీలు మరియు మున్సిపల్ కార్పొరేషన్ల (సభ్యుల ఎన్నికల నిర్వహణ) నియమాలు, 2019ని అనుసరించి, రాష్ట్ర ఎన్నికల సంఘం, మక్తల్ మున్సిపాలిటీలోని 6వ వార్డు నమోదిత ఓటర్లను ఆ వార్డు సభ్యుడిని ఎన్నుకోవాలని ఇందుమూలముగా కోరనైనది. మరియు, ఈ నోటిఫికేషన్ కు జతచేయబడిన అనుబంధం లో సదరు ఎన్నికల నిర్వహణకు సంబంధించిన షెడ్యూల్‌ను కూడా ప్రకటించనైనది.

తెలంగాణ మున్సిపాలిటీలు మరియు మునిసిపల్ కార్పొరేషన్ల (సభ్యుల ఎన్నికల నిర్వహణ) 2019 లోని నియమం 16(4) ప్రకారం, రిటర్నింగ్ అధికారి, అనుబంధంలో ఇవ్వబడిన షెడ్యూల్‌లో

సూచించిన తేదీన, వార్డ్ నెం.6 కు, పోటీ చేస్తున్న అభ్యర్థులందరి తాజా జాబితాను ప్రచురించాలి. అనుబంధంలో ఇవ్వబడిన షెడ్యూల్ ప్రకారం, పోలింగ్ నిర్వహించబడే తేదీ గురించి పోటీ చేస్తున్న అభ్యర్థులకు తెలియజేయడంతో పాటు, విస్తృత ప్రచారం కూడా కల్పించాలని, రిటర్నింగ్ అధికారికి ఆదేశించనైనది.

హైదరాబాద్,
02-04-2026.

ఐ. రాణి కుముదిని,
రాష్ట్ర ఎన్నికల కమీషనర్.

నోటిఫికేషన్ సంఖ్య 150/TGSEC-ULBs/2026, తేదీ.02.04.2026 కు అనుబంధం

సవరించిన ఎన్నికల కార్యక్రమం

మరణించిన అభ్యర్థి స్థానంలో వార్డు నెం. 6 రిటర్నింగ్ అధికారి ఎదుట భారతీయ జనతా పార్టీ తరపున మరొక అభ్యర్థి నామినేషన్ దాఖలు చేయడానికి చివరి తేదీ: **(నోటీసు సంఖ్య 150/TGSEC-ULBs/2026, తేదీ: 10.02.2026 ప్రకారం)**	**06.04.2026 (సోమవారం)** (సాయంత్రం 5.00 గంటల వరకు)
భాజపా అభ్యర్థి దాఖలు చేసిన నామినేషన్ పత్రాల పరిశీలన తేదీ	**07.04.2026 (మంగళవారం)** (ఉదయం 11.00 గంటల నుండి)
భాజపా తరపున చెల్లుబాటయ్యే నామినేషన్ దాఖలు చేసిన అభ్యర్థి వివరాల ప్రచురణ తేదీ	**07.04.2026 (మంగళవారం)** (నామినేషన్ల పరిశీలన పూర్తయిన వెంటనే)
భాజపా అభ్యర్థి నామినేషన్ పత్రాల తిరస్కరణపై, సంబంధిత జిల్లా ఎన్నికల అథారిటీ లేదా వారిచే అధికారం పొందిన అదనపు జిల్లా ఎన్నికల అథారిటీ/డిప్యూటి జిల్లా ఎన్నికల అథారిటీ ఎదుట అప్పీలు చేయడానికి తేదీ	**08.04.2026 (బుధవారం)** (సాయంత్రం 5.00 గంటల వరకు)
భాజపా అభ్యర్థి నామినేషన్ తిరస్కరణపై చేసిన అప్పీలు పరిష్కార తేదీ	**09.04.2026 (గురువారం)** (సాయంత్రం 5.00 గంటల లోపు)
భాజపా అభ్యర్థి తన అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించుకోవడానికి చివరి తేదీ	**10.04.2026 (శుక్రవారం)** (మధ్యాహ్నం 3:00 గంటల వరకు)
తెలంగాణ మున్సిపాలిటీలు మరియు మున్సిపల్ కార్పొరేషన్ల (సభ్యుల ఎన్నికల నిర్వహణ) నియమాలు, 2019 లోని నియమం 14 కింద ఫారంVII లో, పోటీలో ఉన్న అభ్యర్థులందరి తాజా జాబితా ప్రచురణ తేదీ	**10.04.2026 (శుక్రవారం)** (మధ్యాహ్నం 3:00 గంటల తర్వాత)
పోలింగ్ తేదీ	**18.04.2026 (శనివారం)** (ఉదయం 7:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు)
రీ-పోల్ ఏమైనా ఉన్నట్లయితే నిర్వహించబడు తేదీ	**19.04.2026 (ఆదివారం)**
ఓట్ల లెక్కింపు జరుపు తేదీ	**20.04.2026 (సోమవారం)** (ఉదయం 8:00 గంటల నుండి)
ఫలితాల ప్రకటన తేదీ	ఓట్ల లెక్కింపు పూర్తయిన వెంటనే

హైదరాబాద్,
02-04-2026.

ఐ. రాణి కుముదిని,
రాష్ట్ర ఎన్నికల కమీషనర్.

Printed and Published by the Commissioner of Printing, Government of Telangana at Government Central Press, Chanchalguda, Hyderabad.